## అధైర్యపడాల్సిన అవసరం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న భూగర్భశాస్త్రవేత్తలు

కొడంగల్, ఫిబ్రవరి 4: మండలంలోని అంగడిరైచూర్, ధర్మపూర్, టేకల్‌కోడ్ గ్రామాల్లో భూమిలో వింత శబ్దాలు రావడంపై గ్రామస్తులు తహసీల్దార్ విజయ్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో మంగళవారం టేకల్‌కోడ్ గ్రామంలోని రైతువేదికలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి భూకంప శబ్దాలపై పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ భూగర్భ శాస్త్రవేత్తలు డాక్టర్ శశిధర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సురేశ్, టెక్నిల్ అధికారి డాక్టర్ నరేశ్, ఏడీ సత్యనారాయణ మాట్లాడారు. భూమిని పరిశీలించిన మేరకు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్‌ఐ సత్యనా రాయణ, మాజీ సర్పంచ్ గుండప్ప, అడ్వకేట్ బస్వరాజ్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలనకు సహకరించాలి



రుద్రారం గ్రామంలో రక్త నమూనాను సేకరిస్తున్న ఫైలేరియా సిబ్బంది

కొడంగల్, ఫిబ్రవరి 4: దోమ కాటువల్ల సోకే ఫైలేరియా వ్యాధి పట్ల అవగాహన పెంచుకొని వ్యాధి నివారణకు సహకరించాలని సబ్ యూనిట్ అధికారి పకీరప్ప తెలిపారు. మండలంలోని అంగడిరైచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో రుద్రారం గ్రామంలో రక్తనమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటువల్ల ఫైలేరియా, మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అస్కారం ఉంటుందని, దోమలను నివారించుకుంటే ఇటువంటి వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు గాను పరిసరాల పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమని సూచించారు. మురుగునీరు నిల్వకుండా, చెత్తా చెదారం లేకుండా పరిసర ప్రాంతాలను చూసుకోవాలని పేర్కొన్నారు. ఫైలేరియా వ్యాధి ఏవిధంగా సోకుతుంది, దాని వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటి సభ్యుడి రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎండీ రఫీ, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ మహేశ్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరుకు పంట దగ్ధం



పెద్దేముల్, ఫిబ్రవరి 4 : మండల పరిధిలోని పెద్దేముల్ గ్రామంలో లారీలో లోడ్ చేసిన గ్రామానికి చెందిన కాశీం అనే రైతు చెరుకు దగ్ధమైనఘటన చోటు చేసుకున్నది. గ్రామస్థులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన కాశీం అనే రైతు రెండు ఎకరాలలో చెరుకు పంట వేశాడు. మంగళవారం పంటను కోత కోసి లారీలో లోడ్ చేసి ఫ్యాక్టరీకి తరలిస్తుండగా ప్రమాదశాత్తు లారీలో ఉన్న చెరుకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అంటుకొని మంటలు చెలరేగాయి. వెంటనే రైతులు పొలం చుట్టు పక్కల వారు బోరు మోటర్ నీటితో మంటలను అమర్చారు. అదే సమయంలో షార్ట్ సర్క్యూట్ తో ముజీబ్ అనే రైతు చెరుకు పంట కూడా ఒక ఎకరం పూర్తిగా దగ్ధమైంది.

## తిరుమలకు పాదయాత్రగా..



కులకచర్ల, ఫిబ్రవరి 4 : కులకచర్ల మండలం కామునిపల్లి, కులకచర్ల గ్రామాల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి పలువురు వేంకటేశ్వర స్వామి భక్తులు పాదయాత్రగా మంగళవారం బయలు దేరి వెళ్లారు. ప్రతి సంవత్సరం తిరుమలకు పాదయాత్ర ద్వారా బయలు దేరి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సంవత్సరం కూడా తిరుమలకు పాదయాత్రగా భక్తులు బయలు దేరి వెళ్లారు. వీరికి పలువురు నాయకులు, గ్రామాల ప్రజలు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

కులకచర్ల, ఫిబ్రవరి 4 : కులకచర్ల మండల పరిధిలో ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. ఉమ్మడి కులకచర్ల మండలం నుంచి చౌడాపూర్ మండలంలోకి ఏడు గ్రామ పంచాయతీలు వెళ్లడంతో 16 ఎంపీటీసీ స్థానాలు ఉన్న కులకచర్ల మండలం 12 స్థానాలుగా మారింది. దీంతో నాలుగు ఎంపీటీసీ స్థానాలు తగ్గినట్లు అధికారులు తెలిపారు. కుస్మసముద్రం ఎంపీటీసీ స్థానంలో కుస్మసముద్రం, చెరువుముందలితండా(కె), గోరిగడ్డతండా గ్రామ పంచాయతీలు, అంతారం గ్రామ ఎంపీటీసీ స్థానంలో అంతారం, చెరువుముందలి తండా(ఎ) బిందెంగడ్డతండా గ్రామ పంచాయతీలు, బండవెల్కిచర్ల ఎంపీటీసీ స్థానంలో బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీ, ఘనాపూర్ ఎంపీటీసీ స్థానంలో ఘనాపూర్, బొంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలు, ఇప్పాయిపల్లి ఎంపీటీసీ స్థానంలో ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామ పంచాయతీలు, కులకచర్ల-1 ఎంపీటీసీ స్థానానికి కులకచర్ల గ్రామ పంచాయతీ, కామునిపల్లి ఎంపీటీసీ స్థానానికి కామునిపల్లి, చాపలగూడెం, ఎత్తుకాల్వతండా, పీరంపల్లి గ్రామ పంచాయతీలు, ముజాహిద్‌పూర్ ఎంపీటీసీ స్థానానికి ముజాహిద్‌పూర్, రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలు, పటేల్‌చెరువు తండా ఎంపీటీసీ స్థానానికి దాస్యనాయక్‌తండా, పటేల్‌చెరువుతండా, బోట్యనాయక్‌తండా, అల్లాపూర్ గ్రామ పంచాయతీలు, పుట్టపహాడ్ ఎంపీటీసీ స్థానానికి పుట్టపహాడ్, అనంతసాగర్ గ్రామ పంచాయతీలను కేటాయించారు. కాగా కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామ పంచాయతీ గతంలో లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉండేది. లింగంపల్లి చౌడాపూర్ మండలానికి వెళ్లడంతో పీరంపల్లి గ్రామ పంచాయతీని కామునిపల్లి ఎంపీటీసీ స్థానంలో విలీనం చేశారు. దీంతో ఈ ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయాలంటే నాలుగు గ్రామ పంచాయతీల ఓటర్లు అవసరం ఉంటుంది.

### చౌడాపూర్ మండలంలో ఎనిమిది స్థానాలు

చౌడాపూర్ మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలను అధికారులు



కులకచర్ల ఎంపీడీవో కార్యాలయం

ఏర్పాటు చేశారు. కులకచర్ల మండలంలో 12 గ్రామ పంచాయతీలు, నవాబ్‌పేట్ మండలంలోని 13 గ్రామ పంచాయతీలను కలిపి చౌడాపూర్ మండలం ఏర్పాటు చేయగా అందులో 8 ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేశారు. చౌడాపూర్ ఎంపీటీసీ స్థానానికి చౌడాపూర్ గ్రామ పంచాయతీ, ఈర్లవాగుతండా ఎంపీటీసీ స్థానానికి ఈర్లవాగుతండా, విఠలాపూర్, బజ్జ్యానాయక్‌తండా, గోగ్యానాయక్‌తండా గ్రామ పంచాయతీలు, వాల్యానాయక్‌తండా ఎంపీటీసీ స్థానానికి వాల్యానా యక్ తండా, లింగంపల్లి, బొంర్రహేమ్యతండా, అడవివెంకటా పూర్ గ్రామ పంచాయతీలు, మక్తవెంకటాపూర్ ఎంపీటీసీ స్థానానికి మక్తవెంకటాపూర్, మందిపల్, వీరాపూర్ గ్రామ పంచాయతీలు, మల్కాపూర్ ఎంపీటీసీ స్థానానికి మల్కాపూర్, బంగరంపల్లి, అగ్రహా రం, కిష్టంపల్లి గ్రామ పంచాయతీలు, మరికల్ ఎంపీటీసీ స్థానానికి మరికల్, కన్మన్‌కల్వ ఎంపీటీసీ స్థానానికి కన్మన్‌ల్వ, చాకల్‌పల్లి, చిన్న మేగ్యా తండా, నీర్‌సాబ్‌తండా, కొత్తపల్లి ఎంపీటీసీ స్థానానికి కొత్తపల్లి, కొత్తపల్లితండా, పుర్సంపల్లి, లింగన్‌పల్లి గ్రామ పంచాయతీలను కేటాయించారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఈ స్థానాల నుంచి అభ్యర్థులు పోటి చేయాల్సి ఉంటుంది.



కొడంగల్, ఫిబ్రవరి4: రథసప్తమి వేడుకను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మివేంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా విశేష పూజా కార్యక్రమాలు కొనసాగాయి. కొడంగల్ వేంకటేశ్వరుడు సప్త వాహనాలపై కొలువు దీరి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మంగళవారం దేవదేవుడు సూర్యప్రభ, చంద్రప్రభ, హనుమంత, గరుఢ వంటి సప్త వాహనాలపై కొలువుదీరాడు. దారి పొడవునా భక్తులు మంగళ హారతులను అందించి స్వామి వారిని దర్శించుకున్నారు.



వికారాబాద్, ఫిబ్రవరి 4 : రథసప్తమి సందర్భంగా మంగళవారం వికారాబాద్ శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో స్వామివారిని సప్త వాహనాలపై భక్తులు ఊరేగించారు. సూర్యప్రభ, హనుమంత వాహన సేవ, ముత్యాల పందిరి, గరుడ వాహన సేవ, గజవాహన సేవ తదితర వాహన సేవలపై స్వామివారు ఊరేగారు. స్వామివారి పల్లకి సేవలకు భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ఆలయ ధర్మకర్త పద్మనాభం, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కులకచర్ల, ఫిబ్రవరి 4 : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, పీఏసీఎస్ డైరెక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నయ్యజ్జ బాలయ్య, మేకల అంజి, శేఖర్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కులకచర్ల, ఫిబ్రవరి 4 : మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు జీవమిత్ర సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం గురించి కృషి చేయడం అభినందనీయమని హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ సత్తయ్య అన్నారు. హైదరాబాద్‌లోని డీసీసీబీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ సత్యయ్య ఫొటోను ఇసుకతో తయారు చేసి యువకులు సాయిభరత్, ఉత్తమ్ కుమార్‌లు ఆయనకు బహుకరించారు. ప్లాస్టిక్ రహిత సమాజంకోసం కృషిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. చిత్రపటాలను ఇసుకతో తయారు చేసి ప్రతిభను చాటడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కరీం

పరిగి, ఫిబ్రవరి 4: స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎంపీడీవో ఎం.ఎ.కరీం కోరారు. మంగళవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పరిగి మండలంలోని 37 గ్రామపంచాయతీలకుగాను 5 గ్రామపంచాయతీలు పరిగి మున్సిపాలిటీలో విలీనం కావడంతో ప్రస్తుతం 32 గ్రామపంచాయతీలు ఉన్నాయని చెప్పారు. అలాగే ఎంపీటీసీ స్థానాలు 13 నుంచి 11కు తగ్గాయని పేర్కొన్నారు. ఆయా గ్రామపంచాయతీల వారిగా ఓటర్ల జాబితా సిద్దంగా ఉందని, వాటిలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో18 సంవత్సరాలు నిండిన వారందరినీ ఓటరుగా నమోదుకు రాజకీయ పార్టీలు చైతన్యం చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య...



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

బషీరాబాద్, ఫిబ్రవరి 4 : ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన తాండూరు-బషీరాబాద్ రోడ్డు మార్గంలో నవల్గా గేట్ సమీపంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..నవల్గా గ్రామానికి చెందిన శామప్ప(39)ని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది దారుణంగా హత్య చేశారు. గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో బషీరాబాద్ ఎస్సై శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ జరిపి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేశ్ ఘటనా స్థలానికి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి వివరాలు సేకరించారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం



కులకచర్ల, ఫిబ్రవరి 4 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి వెళ్లేందుకు గాను మంగళవారం గ్రామంలో సన్నాహక సమావేశం జరిగింది. గ్రామానికి చెందిన డప్పు ప్రవీణ్‌కుమార్, కొనసాగళ్ల దీపిక చిన్నారులు వారి వంతు సహాయంగా రూ. 500 చొప్పున నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కులకచర్ల మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ తుప్పలి వెంకటేశ్, దళిత సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, జంబు వెంకటయ్య, ఆనంద్, నాగని వెంకట్‌రాములు, అంతారం సురేశ్, నాగని బిచ్చన్న, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మొగులయ్య, వెంకటయ్య, మొగులయ్య, రాములు, అంజి తదితరులు పాల్గొన్నారు.

### వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య

వికారాబాద్, ఫిబ్రవరి 4 : వరకట్నం వేధింపులకు ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వికారాబాద్ ఎస్సై సత్యనారాయణరాజు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ పట్టణంలోని సాకేత్ నగర్ కాలనీకి చెందిన సాయికుమార్, శ్రీజ(21)లకు రెండున్నర నెలల క్రితం వివాహం జరిగింది. కొంత కాలంగా అదనపు కట్నం తేవాలని భర్త, కుటుంబ సభ్యులు శ్రీజను మానసికంగా వేధించారు. వేధింపులు భరించలేక మంగళవారం తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి శ్రీజ మృతదేహాన్ని పరిశీలించారు.

### ఎంసీహెచ్‌లో నవజాత శిశువు మృతి

యాలాల, ఫిబ్రవరి 4: తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో పసికందు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామానికి చెందిన పిట్ల నర్సింహులు భార్య రాజేశ్వరి పురిటి నొప్పులతో సోమవారం రాత్రి ఆసుపత్రికి వచ్చామన్నారు. అప్పటి నుంచి తమకు సరైన సమాచారాన్ని వైద్యులు అందించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రాజేశ్వరి ఆరోగ్య విషయమై సమాచారాన్ని అందించకుండా పాప ఆరోగ్యం బాగుందని మాతో చెప్పుతూ చివరకు శిశువు మృతి చెందిందని చెప్పారని కన్నీటి పర్యంతమయ్యారు. ఎంసీహెచ్‌లో వైద్య సేవలు ఏమాత్రం బాగాలేదని వాపోయారు. ప్రైవేటు ఆసుపత్రికి పోయినా తమ బిడ్డ దక్కేదన్నారు. ప్రభుత్వ డాక్టర్ల వైఫల్యానికి తమ బిడ్డ దూరమైందన్నారు.

## వార్డులవారీగా ఓటరు జాబితా సిద్ధం



పార్టీల నాయకులతో సమావేశమైన ఎంపీడీవో నర్సింహులు

ధారూరు, ఫిబ్రవరి 4: పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా సప్లిమెంటరీ ఓటర్ జాబితా సిద్ధం చేసి మండల స్థాయి అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో నర్సింహులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో షఫిఉల్లాఖాన్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మండల అధ్య క్షులు శ్రీకాంత్ రెడ్డి, మాన్‌సింగ్, రమేశ్ ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.


CITATION
IN THE COURT OF ADDL. CIVIL JUDGE AT CHINCHOLI
O.S.No. 73/2021

**Jagannath, S/o. Shivaraya Imadapur,** Age: 46 years, Occupation: Agriculture, R/o. Bedagapalli Village Tq. Chincholi Dist. Kalaburagi. ...Plaintiff

VERSUS

**1] Gouramma, W/o. Shivaraya,** Age: 70 years, Occupation: Agriculture, R/o. Iragapalli Tq. Chincholi Dist. Kalaburagi since died her LRs. **1a] Tukkappa, S/o. Bakkappa,** Age: 50 years, Occupation: Agriculture, R/o. Ganapur Tq. Chincholi Dist. Kalaburagi. **1b] Santosh, S/o. Tukkappa,** Age: 35 years, Occupation: Agriculture, R/o. Ganapur Tq. Chincholi Dist. Kalaburagi. **1c] Prabhu, S/o. Tukkappa,** Age: 30 years, Occupation: Agriculture, R/o. Ganapur Tq. Chincholi Dist. Kalaburagi. **1d] Padmamma, W/o. Vithal (D/o. Tukkappa),** Age: 32 years, Occupation: Agriculture, R/o. Sangareddypalli Post Jinagurthi Mandal Tandur Dist. Vikarabad (TS). **1d] Padmamma, W/o. Vithal (D/o. Tukkappa),** Age: 32 years, Occupation: Agriculture, R/o. Sangareddypalli Post Jinagurthi Mandal Tandur, Dist. Vikarabad (TS). **2] Suganamma, D/o. Shivaraya (W/o. Anjalappa),** Age: 44 years, Occupation: Agriculture, R/o. Kotabaspalli Tq. Tandur. **3] Saraswathi, D/o. Shivaraya (Ningappa),** Age: 42 years, Occupation: Agriculture, R/o. Iragapalli Tq. Chincholi Dist. Kalaburagi. **4] Ravindra, S/o. Devindrappa,** Age: 58 years, Occupation: Agriculture, R/o. Iragapalli Tq. Chincholi Dist. Kalaburagi. **5] Amruth, S/o. Devendrappa,** Age: 55 years, Occupation: Agriculture, R/o. Iragapalli Tq. Chincholi Dist. Kalaburagi. **6] Shivaputrappa, S/o. Shivaraya,** Age: 50 years, Occupation: Agriculture, R/o. Bedagapalli Tq. Chincholi Dist. Kalaburagi. **7] Laxman, S/o. Shivaraya,** Age: 55 years, Occupation: Agriculture, R/o. Bedagapalli Tq. Chincholi Dist. Kalaburagi. **8] Maruthi, S/o. Shivaraya,** Age: 50 years, Occupation: Agriculture, R/o. Bedagapalli Tq. Chincholi Dist. Kalaburagi. **9] Nagappa, S/o. Shivaraya,** Age: 38 years, Occupation: Agriculture, R/o. Bedagapalli Tq. Chincholi Dist. Kalaburagi. **10] vimalabai, D/o. Shivaraya (W/o. Parameshwara),** Age: 60 years, Occupation: Agriculture, R/o. Penchanpalli Tq. Chincholi Dist. Kalaburagi. **11] Laxmi, D/o. Shivaraya (W/o. Tuljappa),** Age: 36 years, Occupation: Agriculture, R/o. Hudahalli Tq. Chincholi Dist. Kalaburagi. **12] Laxmi, D/o. Shivaraya (Siddappa),** Age: 34 years, Occupation: Agriculture, R/o. Satapatanhalli Tq. Sedam Dist. Kalaburagi. **13] Shekappa, S/o. Devappa,** Age: Major, Occupation: Agriculture, R/o. Iragapalli Tq. Chincholi Dist. Kalaburagi. ...Defendants

Defendant No. 1d
**1d) Padmamma, W/o. Vithal (D/o. Tukkappa),** Age: 32 years, Occupation: Agriculture, R/o. Sangareddypalli Post, Jinagurthi Mandal Tandur Dist. Vikarabad (TS).

Whereas the above named petitioners has instituted the above suit for partition and separate possession the Hon'ble Court has served the summons to the all defendants, but you the defendant No. 1d is intentinally avoding to receive the summons notice of the Hon'ble Court.

Hence, you are hereby directed to appear in this Court in person or by Pleader dully instructed to answer all materirals questions. Relating to the case or accompanied by some person able to answer in the above matter on **12-03-25 at 11.00 AM,** failing which the matter will be determined according to law.

Take notice that in default of your appearance on the day mentioned above the case will heard and decided in your absence.


Given under my hand and the seal of this Court the 27th day of Janauary, 2025.

Through
**Sd/- H.M. PUJARI, Advocate,** Chincholi.
By order of the Court
**Sd/- Chief Ministerial Officer,**
Addl. Civil Judge at Chincholi
Chief Ministerial Officer, Prl. Civil Judge & JMFC Court, Chincholi-585 397.



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962


## రైతుదీక్షను విజయవంతం చేయాలి



నవాబుపేట, ఫిబ్రవరి4: నేడు నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రైతు దీక్షను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నవాబుపేట మం డలం ఉపాధ్యక్షుడు దాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి రానున్నట్లు దాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం గంగ్యాడ గ్రామంలో పార్టీ ఉపాధ్యక్షుడు వాల్‌పోస్టర్లను అంటించారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి పి. మహేశ్ కార్యకర్తలు ఉన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని వాటిపై నిరసన తెలిపేందుకే ఈ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా 32 గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి దీక్షకు సంబంధించిన విషయంపై అవగాహన కల్పించిన్నట్లు తెలిపారు.

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి..

కొడంగల్, ఫిబ్రవరి 4: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల్లో కంటే బీసీ జనాబా అధికంగా ఉందని కాబట్టి 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మర్పల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని దామస్తాపూర్ గ్రామంలో సుంకి పెంటమ్మ మంగళవారం ఉదయం మరణించింది.. ఆ విషయం తెలుసుకొని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆమె అంత్యక్రియలకు రూ.5 వేలు పంపగా స్థానిక మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు.. కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు శివకుమార్, సల్లవుద్దీన్, పరశురామ్, అశోక్ రెడ్డి, మాణిక్యం, లాలప్ప, రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని మృతదేహం వివరాలు లభ్యం

యాలాల, ఫిబ్రవరి4: కాగ్నా నదిలో గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మంగళవారం తాండూరు పట్టణం సాయిపూర్‌లో నివాసముంటున్న శ్రీనివాస్(40) మృతదేహంగా కుటుంబ సభ్యులు గుర్తించారు. శ్రీనివాస్‌కు మద్యం అలవాటు ఉందని, జనవరి 31వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్ రాత్రయినా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్క, బంధువుల ఇళ్లలో వెతికినట్లు తెలిపారు. మద్యం మత్తులో నదిలో స్నానం చేయడానికి దిగి ఈత రాక మరణించి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తల్లి సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.